
## జిల్లా ఎస్‌టియు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవ ఎన్నిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 19, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్‌టియు శాఖ అధ్యక్షులుగా బి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగ ఎస్.శివాజీలు ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను, జిల్లా కార్యవర్గసభ్యులను ఎస్‌టియు ఉపాధ్యాయులు ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో జిల్లా కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన 3డిఎలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సి బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు శ్రేయస్సు కోసం గత 76ఏళ్లుగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడు తూనే ఉందని వారు అన్నారు. ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం ఎస్‌టియు నిరంతరం కృషి చేస్తుందని అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎస్.శివాజీలు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సదానందంగౌడ్ జిల్లా నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీ కార్యవర్గం, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## శామీర్‌పేట పెద్ద చెరువులో జరిగిన ఛత్ పూజలు

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త** శామీర్‌పేట పెద్ద చెరువులో ఉత్తర భారతీయులు పలువురు భారీ సంఖ్యలో కుటుంబ సభ్యులతో విచ్చేసి ఛత్ పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేట పెద్ద చెరువుకు వారు చేరుకుని సూర్యాఅస్తమ సమయంలో చెరువులో వారు ప్రత్యేక పూజలు చేశారు. చెరువు నీటి ప్రాంగణం అంత కూడ ఛత్ పూజల సందర్భంగ భక్తులతో కిటకిటలాడింది. చెరుకు చెట్లతో, అరటి ఆకులతో అలంకరణలు చేసి చెరువు నీటిలో గంగా మాతకు వారు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగ సోమవారం ఉదయం తెల్లవారు జామున కూడ వారు శామీర్‌పేట పెద్ద చెరువులో సూర్యోదయ సమయంలో చెరువులో నీటిలో పూజలు చేయనున్నారు. ప్రతి ఏటా దీపావళి పండుగ తరువాత వారు ఛత్ పూజలు నిర్వహించుకుని శామీర్‌పేట పెద్ద చెరువుకు విచ్చేసి ఛత్ పూజలు చేయటం ఆనవాయితీగ వస్తుంది. దీనిలో భాగంగ శామీర్‌పేట పెద్ద చెరువుకు ఆదివారం సాయంత్రం వారు విచ్చేయటం జరిగింది. సోమవారం ఉదయం కూడ విచ్చేసి ప్రత్యేక పూజలు ఛత్ పూజలు నిర్వహించటం జరుగుతుందన్నారు.

# బిఆర్‌ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య కుటుంబపాలనంతా అవినీతి మయం

- -కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్ హత్యలు చేయడంలో దిట్ట
- -యాదయ్య పేదల భూములను అక్రమించుకోవడం
- -దేశ సమైక్యతకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- -చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం వెల్లడి



ఎన్నికల్లో చేవెళ్ళ బిజెపి అభర్థి రత్నంను గెలిపించాలని కోరుతున్న జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**చేవెళ్ల, నవంబర్ 19, ప్రభాతవార్త :**
తెలంగాణలో సిఎం కెసిఆర్ కుటుంబపాలన, చేవెళ్ల నియోజకవర్గం లో బిఆర్‌ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య కుటంబపాలనంతా అవినీతి మయంగా మారిందని, అందిన కాడికి దోచుకోడం తప్పా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం విమర్శించారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం మాట్లాడుతూ చేవెళ్ల బిఆర్‌ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య భూకబ్జాలు చేస్తూ ప్రజలను భయంభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. చేవెళ్లకు జరుగుతున్న అవినితిని అరికట్టేం దుకు బిజెపి ప్రభుత్వ అధికారంలోకి రావాలన్నారు. ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్న ఏమ్మార్పీఎస్ వర్గీకణ అమలుకు మోడీ ప్రభుత్వం అంగీకరించిదన్నారు. సిఎం కెసిఆర్ ముదిరాజులకు ప్రాదాన్యతను ఇవ్వడంలేదన్నారు. కాళ్లమొక్కి చెప్పుచేతల్లో ఉన్న నాయకులకు మాత్రమే బిఆర్‌ఎస్ పార్టీ టికెట్‌లను ఇచ్చిందన్నారు. నామినేటేడ్ పదవులను అమ్ముకోవడం బిఆర్‌ఎస్ నేతలకు అలవాటన్నారు. కాంగ్రెస్ పార్టీకి పాలించే సత్తాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్దులు లేనట్లు హత్యలు, వాహనాలను సరఫరా చేసిన భీంభరత్‌ను పోటికి దింపిందన్నారు. ప్రజలకు మంచి చేసే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంకు రక్షణ కవచంగా ఉండి కాపాడుతుందన్నారు. విద్యవైద్య సదుపాయలను కల్పించి పేదల ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వం పేరగడిస్తుందన్నారు. పిఎం మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ఎవరికి మచ్చలేదన్నారు. అవినీతికి తావులేకుండా బిజెపి నాయకులు పరిపాలన సాగిస్తున్నారన్నారు.

చేవెళ్ల మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి మాట్టాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపించి ప్రగతి భవన్ బద్దలు కోట్టాలన్నారు. బిజెపికి యువకుల మద్దతు ఎక్కువగా ఉందని, క్రమ శిక్షణకు మారుపేరుగా బిజెపి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. తెలంగాణలో అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులను మంజూరు చేస్తుంటే మంత్రి కెటిఆర్ బిజెపి ఎం ఇస్తుందని అసత్య ప్రకటనలు చేయడం సిగ్గు చేటన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ అహయంలో ఎవరికి కూడ ప్రభుత్వ పథకాలు అందలేదన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్ది కెఎస్ రత్నంను అత్యధిక మేజార్టీతో గెలిపించాలన్నారు. చేవెళ్ల అభ్యర్ధి కెఎస్ తర్నం గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, జిల్లా అద్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, మదన్‌గౌడ్, నవీన్, చేవెళ్ల మండల పార్టీ అద్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, జిల్లా నాయకులు వెంకట్‌రామరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వండ్ల బండి చిరు వ్యాపారికి కార్డు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆనంద్

## బతుకులు బాగుపడాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలి

### బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**వికారాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** అందరి బతుకులు బాగుపడాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలుపాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికాఆరబాద్ పట్టణంలోని ప్రధాన రోడ్డు మార్గంలోని వ్యాపార సముదాయాల దుకాణాదారులను కలిసి ముచ్చటించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను మరో సారి ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ, 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేయలేని అభివృద్ధి తొమ్మిదిన్నరేళ్ళలో జరిగిందని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా ఇంటింటి తాగు నీరు ఇచ్చి ఆడబిడ్డల కష్టాలు తీర్చిన ఏకైక సీఎం కేసీఆర్ అని ఆయన తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సైతం త్వరలోనే పూర్తి చేసి మన జిల్లాను సస్యశ్యామలం చేయనున్నట్లు ఆయన తెలిపారు. కడుపులో శిశువు పూనినప్పటి నుంచి పండు ముసలి వరకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. గతంలో రైతులు పెట్టుబడులకు డబ్బులులేక అధిక వడ్డీలకు డబ్బులు తీసుకోవడంతో వారి ఆస్తులు జప్తు చేసేవారని, ప్రస్తుతం ఆ ఇబ్బందులు కలుగకుండా పెట్టుబడి సాయం కింద రైతు బంధు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో సైతం కాపీ కొట్టి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కల్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకాలతో పేదల పెండ్లి పెద్దగా సీఎం కేసీఆర్ అయ్యారని తెలిపారు. ఇవన్నీ పథకాలు అమలు కావాలన్నా..మరింత మన రాష్ట్రం, మన నియోజకవర్గం అభివృద్ధి కావాలన్న మరో సారి కారు గుర్తుకు ఓటు వేసీ బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు విజయ్‌కుమార్, వెంకటేశం, మోముల రాజ్‌కుమార్, లక్ష్మణ్, కిషోర్, బుచ్చిబాబు గౌడ్, తిమ్మని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

## ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### ఎమ్మెల్యేగా గెలిపించండి.. యువతకు ఉపాధి కల్పిస్తా

### మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట,/ కీసర, నవంబరు 19, ప్రభాతవార్త**
బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని, కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయమని, మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిపించాలని, యువతకు ఉపాధి కల్పిస్తానని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. శామీర్‌పేటలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకరగౌడ్‌ల, మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ల సమక్షంలో శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, శామీర్‌పేట గ్రామ ఎంపిటిసి సభ్యుడు డి.సాయిబాబు, పలువురు నాయకులు, యువకులు బిఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగ మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో గతంలో టిడిపి, కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వాల హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి వచ్చాక సమస్యలు పట్టించుకోలేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. మేడ్చల్‌లో ఈ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని, డబ్బు రాజకీయాలను కాంగ్రెస్ నాయకులు, ప్రజలు అడ్డుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగ తనను గెలిపించాలని, మేడ్చల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్‌ను, శామీర్‌పేట గ్రామ ఎంపిటిసి సభ్యుడు డి.సాయిబాబును, పలువురు నాయకులు, యువకులను వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, పార్టీ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు, మండల నాయకులు స్వాగతించి అభినందించారు. శామీర్‌పేట అభివృద్ధి కోసం తాము బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మాజీ సర్పంచు బి.కిషోర్ యాదవ్, ఎంపిటిసి సభ్యుడు డి.సాయిబాబులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, బి.నర్సింలుయాదవ్, వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మజీద్‌పూర్ ఎంపిటిసి అశోక్‌రెడ్డి, టిపిసిసి మైనార్టీసెల్ కోఆర్డినేటర్, మండల కోఆప్షన్‌సభ్యుడు ఎండి ముజీబ్, జిల్లా నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, జి.బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, ఎన్.విష్ణుగౌడ్, మాజీ చైర్మన్ సత్యనారాయణ, ఎం.అంజనేయులు, బిక్షపతి, పలువురు కాంగ్రెస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలో మాజీ సర్పంచు కిషోర్‌యాదవ్, ఎంపిటిసి డి.సాయిబాబులు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగ మాట్లాడుతున్న మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, నాయకులు

### బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కీసర మండల వైస్‌ఎంపిపి, ఉపసర్పంచు

కీసర మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ల సమక్షంలో కీసర మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కీసర మండల వైస్‌ఎంపిపి సత్తిరెడ్డి, కీసర ఉపసర్పంచు లక్ష్మణ్‌శర్మలతో పాటు పలువురు నాయకులు బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి నివాసంలో వారు బిఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, బిఆర్‌ఎస్ ప్రభుత్వం పట్ల విసుగు చెంది పలువురు బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరటం శుభపరిణామం అని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, గెలుపుదిశగ పయనం కొనసాగుతుందని పలువురు మరి కొందరు నాయకులు కాంగ్రెస్‌లో చేరటానికి సిద్ధం అవుతున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేను గెలిపించటానికి పార్టీ నాయకులు కష్టపడి పనిచేయాలని నాయకులను కోరారు.

## వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే..

### లోకల్ ఎమ్మెల్యేకు డిపాజిట్ కుడా వచ్చే పరిస్థితి కూడా లేదు

### వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు గడ్డం ప్రసాద్‌కుమార్



మోమిన్‌పేట్ మండల కేంద్రంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, (అంతర్ చిత్రంలో) చిన్నారికి ముద్దు పేడుతున్న ప్రసాద్‌కుమార్

**కోట్‌పల్లి, నవంబరు 19, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని నవంబరు 30న జరగబోయే ఎన్నికల్లో లోకల్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు డిపాజిట్ కుడా వచ్చే పరిస్థితి లేదని, రాష్ట్రంలో కూడా కెసిఆర్ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం నాడు మోమిన్‌పేట్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం భాగంగా పర్యాటించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. కేసీఆర్ దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధులు ఇస్తానని అందరికీ ఇవ్వకుండా ప్రజలు మోసం చేశాడని, ఈ పథకాలు అందినవారు మాత్రమే బిఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని, మిగిలిన వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని, తిరిగి తెలంగాణలో రేవంత్‌రెడ్డి హయాంలో ఇందిరమ్మ పాలన రాబోతుందన్నారు..ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాద్‌కుమార్ ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను తెలియజేస్తూ గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం శాంతికి, స్వేచ్ఛకు చిహ్నంగా కపోతాలను ఆకాశంలోకి ఎగరేశారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మా నాన్నను ఆశ్వీరదించండి

**కోట్‌పల్లి, నవంబరు 19, ప్రభాతవార్త;** మా నాన్నకు ఆశ్వీరదించి అసెంబ్లీ పంపాలని వికారాబాద్‌ను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేస్తా మని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య చేతన్ అన్నారు. ఆదివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ తెచ్చిన గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని రాష్ట్రంలో అధికార బీఆర్‌ఎస్ పార్టీకి ఓటుతో సమాధానం చెపుదామని ఈసారి మా నాన్నకు అవ కాశం ఇస్తే వికారాబాద్‌ను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేస్తామన్నారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం గత పది సంవత్స రాల పాలనలో అభివృద్ధి కుంటపడి తాగుబోతు తెలంగాణగా తయ్యారైందన్నారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలని అమె పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి పి.నర్సింహారెడ్డి, శ్రీశైలం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

### వంద నిమిషాల్లోనే ఫిర్యాదులపై చర్యలు : మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 19, ప్రభాతవార్త**
ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని, వంద నిమిషాల్లోనే ఆ ఫిర్యాదులపై తక్షణం చర్యలు తీసుకోవటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లైతే ప్రజలు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగ రూపొందించిన సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చె ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబరు వివరాలు లేకుండ ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఎన్నికల సమయంలో డబ్బులు, బహుమతులు, మద్యం పంపిణీ అనుమతి లేకుండ ప్రైవేట్ ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం ఓటర్లకు బెదిరింపులు, రాత్రి పదిగంటల తరువాత ప్రచారం తదితర వాటిపై సి.విజిల్‌యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలన్నారు. యువత ఓటు తప్పనిసరి వేయాలని, ఓటు వేసి సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదన్నార. సి.విజిల్ యాప్ ద్వారా వచ్చె ఫిర్యాదులకు వంద నిమిషాల్లోనే చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎన్నికలలో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ ఇతర ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుల చేయవచ్చున్నారు. ఫిర్యాదుదారుని ఫోన్ నెంబరు గోప్యంగ ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు చేసి డబ్బులు, మద్యం పంపిణీలు చేసినా లైవ్ ఫోటోలు, వీడియోలు సి విజిల్ యాప్ ద్వారా పంపాలన్నారు. లైవ్ పోటోలు, వీడియోలు తీసేటపుడు అప్లోడ్ చేసే సమయంలో జిపిఎస్ ఆన్‌లైన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్‌ఫర్‌మేషన్ ద్వారా అటోమిటిక్‌గ లోకేషన్ నమోదు అవుతుందన్నారు. సభలు, సమావేశాలు విద్వేషపూరిత ప్రసంగాలు చేసినా, అనుమతులు లేకుండ ర్యాలీలు నిర్వహించినా ఇతర ఉల్లంఘనలపై లైవ్‌ఫోటోలు వీడియోలు పంపాలన్నారు. జిల్లాలోని యువత సి.విజిల్ యాప్‌ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘనలను తమ దృష్టికి తీసుకరావాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. 24గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుంచి సి విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయటం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగ ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 243కేసులు నమోదు కాగ వాటిని ఎప్పటికపుడు సంబంధిత అధికారులు పరిష్కరించటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

### జిల్లాలో 50.96కోట్లకు పైగా..నగదు స్వాధీనం..జిల్లా కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 19, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగ 50.96కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకోవటం జరిగిందని, జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ.40కోట్లకు పైగా నగదు తిరిగి అప్పగించటం జరిగిందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగ అనేక చోట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృతంగ తనిఖీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. దీనిలో ఇప్పటి వరకు 50కోట్ల 96లక్షల 86వేల 905 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని అదే విధంగ ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో 1,90,407లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 979కేసులు నమోదు చేసి 426మందిని అరెస్ట్ చేయటం జరిగిందన్నారు. తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న రూ.40,14,75,823 రూపాయలు నగదు తిరిగి అప్పగించామన్నారు. గ్రీవెన్స్ కమిటీ దృవపత్రాలు పరిశీలించి వాటిని తిరిగి అప్పగించటం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి అధికారులు, పోలీసులు వాహనాలు, తదితర తనిఖీలు చేపట్టటం, ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి రూ.50వేల కంటే ఎక్కువగ నగదు తీసుకవెళ్లరాదని, ఒక వేళ తీసుకవెళ్లినా వాటికి సంబంధించి దృవపత్రాలు ఉండాలని, లేకుంటే ఆ నగదును సీజ్ చేయటం జరుగుతుందన్నారు. పట్టుకున్న నగదును అన్ని రకాల రశీదులు, తగిన సాక్ష్యాధారాలతో తిరిగి తీసుకునేందుకు జిల్లా కలెక్టరే ట్ కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఎఫ్-12లో గ్రీవెన్స్ కమిటీలో సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

## మేమంతా కాంగ్రెస్ వెంటే ఉంటాం .!

### కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డికే మద్దతు

**తాండూరు, నవంబరు 19, ప్రభాతవార్త :** మేమంతా కాంగ్రెస్ పార్టీ వెంటే ఉంటామని.. కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డికే సంపూర్ణ మద్దతు ఇస్తామని తాండూరులో హామాలి, దడువై, చాట కార్మిక సంఘం నాయకులు, కార్మికులు ప్రకటించారు. బీఆర్‌ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. ఆదివారం తాండూరులో హామాలి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మనోహర్‌రెడ్డితో కలిసి హామాలి, దడువై, చాట సంఘాల కార్మికులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరిన హామాలి కార్మికులు తిరిగి సొంతగూటిలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారని వచ్చిన ప్రచారాన్ని ఖండించారు. హమాలి కార్మికులమంతా కాంగ్రెస్ పార్టీకే సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్‌ఎస్ చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. ఎన్నికల్లో అవినీతి బీఆర్‌ఎస్ పార్టీని ఓడిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ మాయమాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. మనోహర్‌రెడ్డి గెలిచిన వెంటనే హమాలి, దడువై, చాట కార్మికులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కావలి సంతోష్, కాంగ్రెస్ నాయకులు పటేల్ కిరణ్‌కుమార్, ఆయా సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లాల్‌గడిమలక్‌పేట్‌లో జరిగిన బోనాల పండుగ

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త** లాల్‌గడిమలక్‌పేట్‌లో ఆదివారం బోనాల పండుగను ఆ గ్రామ ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ దళితవాడ ప్రజలు శ్రీమాతమ్మ, శ్రీపోచమ్మ అమ్మ వార్లకు బోనాలు చేసి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, ఆ బస్తీ ప్రజలు బోనాల పండుగను ఘనంగ జరుపుకుని అమ్మవార్లకు మొక్కులు తీర్చు కున్నారు. సోమవారం శ్రీఎల్లమ్మ పండుగ సందర్భంగ బోనాలు చేసి అమ్మవారికి సమర్పించనున్నట్లు ఆ కాలనీ వాసులు పేర్కొన్నారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ దళితవాడల ప్రజలు బోనాల పండుగను రెండు రోజులు పాటు నిర్వహించటం జరుగుతుంది. బోనాల పండుగ సందర్భంగ ఆలయాలను ముస్తాబు చేశారు.



